

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 9 జూలై 2025
పేజీలు : 10

# ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఆర్థికాభివృద్ధి సాధన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి




ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి సాధనకు కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి మార్గాలతో కుటుంబ పోషణలో భాగ్యస్వామ్యం కావాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంధీర బోయి అన్నారు.జడ్చర్ల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శక్తి సంబరాలు ఈ నెల 12 నుంచి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి ,శాసన సభ్యులు సూచనలు

# కల్వకుర్తి లిఫ్ట్ ద్వార నీటిని విడుదల చేసిన మంత్రి జూపల్లి

నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎల్లూరు గ్రామంలో నిరెగుమాన్ గడ్డ వద్ద గల మహాత్మాగాంధీ-కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్లో మంగళవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మోటార్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.ఎంజీఎల్ఐ ప్రాజెక్ట్ లోని 28,29,30 ప్యాకేజి క్రింద ఉన్న ఎల్లూరు,సింగోటం, జొన్నల బొగుడ,గుడిపల్లి గట్టు జలాశయాలను నింపి ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయనున్నారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపో యిందన్నారు.



# ఎన్నికలకు కసరత్తు!




**మహబూబ్‌నగర్:**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. మండల ప్రాదేశిక నియోజకవర్గ(ఎంపీటీసీ) స్థానాల పునర్విభజనకు నిర్ణయించింది. ఈ ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసి ప్రత్యేకంగా షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఏ ఎన్నికలు వచ్చినా నిర్వహించేందుకు అధికారులు సమాయాత్తం అవుతున్నారు.

స్థానాల్లో మార్పులు.. : మహబూబ్‌నగర్: జిల్లాలో 184 స్థానాలుండగా మార్పులు చోటుచేసుకున్నాయి. దేవరకద్ర మున్సిపాలిటీ అయ్యింది. వికారాబాద్ జిల్లాలో పలు గ్రామాలు కలిశాయి. మహబూబ్‌నగర్ నగరపాలికలో జైనెల్లిపూర్, దివిటిపల్లి గ్రామాలు విలీనమయ్యాయి. భూత్పూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఏర్పాటైంది. ఆయా పరిణామలతో 9 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి.

రాజోలి మండల పరిషత్ కార్యాలయం

నారాయణపేట: గతంలో 11 మండలాలు ఉండగా నూతనంగా కొత్తపల్లి, గుండుమాల్ ఏర్పడ్డాయి. మద్దూరు మున్సిపాలిటీ అయ్యింది. కోస్గి మండలంలోని రెండు గ్రామాలు వికారాబాద్ జిల్లాలో కలిపారు. మొత్తం 140 స్థానాలకు నాలుగు తగ్గి 136 స్థానాలు ఖరారయ్యాయి.

వనపర్తి: జిల్లాలో గతంలో 14 మండలాలు ఉండగా.. నూతనంగా ఏదుల ఏర్పాటైంది. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 5 పంచాయతీలు జిల్లాలో విలీనం అయ్యాయి. గతంలో 128 ఎంపీటీసీ స్థానాలకు 5 పెరిగి 133కి చేరాయి.

# బొటానికల్ గార్డెన్ నిర్వహణ అద్భుతం...పరిశోధనలకు ఊతం

-గార్డెన్ కు చేయూతనిస్తాం
-టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్
-బి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల తో మాటామంతి
-విద్యార్థులలో స్ఫూర్తిని నింపిన కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల : జూలై 8 (ప్రజా జ్యోతి)** బి.ఆర్.అర్.ప్రభుత్వ డిగ్రీ కళశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించారు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం జడ్చర్ల లోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సందర్శించారు. వీరికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. నర్మద స్వాగతం పలికారు. కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న బి ఎల్ ఓ ట్రైనింగ్ ను సందర్శించిన కలెక్టర్ అనంతరం డిగ్రీ తృతీయ సంవత్సరం బీ జెడ్ సి తరగతి గదిలోకి ప్రవేశించి కాసేపు అధ్యాపకురాలిగా మారారు. విద్యార్థుల ను పలు అంశాలపై ప్రశ్నలగిడి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీయ క్రమశిక్షణ, స్వయం ఉపాధి, అనుకున్న విజయాలను ఎలా చేరుకోవాలి అనే అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. విద్యార్థుల కు అవసరమైన కంప్యూటర్ లాబ్, స్వయం రక్షణ కోసం కరాటే లాంటి విద్యలు, పోటీ పరీక్షలు ముఖ్యంగా సివిల్స్, గ్రూప్స్ ప్రిపరేషన్ కు కావలసిన వసతులను ఏర్పాటు చేస్తామని విద్యార్థుల కు డ్రైవింగ్ నేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు.అనంతరం కళాశాలలో ని తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించారు. మొదటగా గార్డెన్ కు అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిరక్షణ మరియు విద్యాకేంద్రం ను సందర్శించారు. కలెక్టర్ కు గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నిల్వజేసిన ఇటీవల రక్షించిన పాములను చూశారు. అక్కడ భద్రపరచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని చూసి ఆనందపడ్డారు. వీటి గురించి సదాశివయ్య ను పరిశీలించి మొక్కను నాటి నీరు పోశారు. గార్డెన్ ఏర్పాటు చేసిన తీరును అభివృద్ధి చేస్తున్న సదాశివయ్య ను అభినందించారు. గార్డెన్ కి కావలసిన సహాయ సహకారాలు చేస్తామని తెలిపారు. గార్డెన్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న నెట్ హౌస్ లను, ఆర్కిడ్ హౌస్, కాక్టస్ హౌస్ లను చూసి కలెక్టరేట్ ఆవరణలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని సదాశివయ్య కు సూచించారు. విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించాలని అధ్యాపకులకు సూచించారు. కలెక్టర్ గార్డెన్ లో పండిన స్టార్ ఫ్రూట్స్ ను గార్డెన్ సమన్వయకర్త మరియు ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. నర్మద బహుమానం గా అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. నర్మద, అధ్యాపకులు డా. సదాశివయ్య, రాఘవేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, రాజేశ్వరి, వెంకట్ రెడ్డి, రజని తదితరులు ఉన్నారు. భవిత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ జడ్చర్ల పట్టణం లోని భవిత పాఠ శాలను మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు టీచర్లు విజయలక్ష్మి, సునితలను భవితలో జరిగే స్పీచ్ థెరపీ,ప్రత్యేక విద్య,లివింగ్ థింగ్స్ పిజియో థెరపీ గురించి అడిగి వివరంగా తెలుసు కున్నారు. నేడు జరిగిన ఫిజియోథెరపి గురించి పిజియోథెరపిస్టును, పిల్లల తల్లిదండ్రులను భవితలో జరిగే కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమములో ఎం ఈ. ఓ.మంజుల, తహసీల్దార్ నర్సింగ రావు ,తదితరులు ఉన్నారు.

## పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**కోరుట్ల :** పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగుపెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసుగల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడుగా చరిత్ర సృష్టించాలన్నారు.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని కొనియాడారు. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారన్నారు. అనంతరం ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరచి ప్రజల గుండెల్లో ఒక చెదరని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,మ్యాకల నర్సయ్య ,జిల్లా నాయకులు చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా ,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసి ఉర్ రహమాన్, (వసీం), నాయకులు ఆడెపు మధు, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,కటుకం దివాకర్, గోడికె రాములు,కోట గంగాధర్,రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, పెండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాస్ ప్లాంటేషన్ వన మహోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేగ్యాం గ్రామ పంచాయతీ లోని రైతు వేదిక దగ్గర దాదాపు 10 ఎకరాల స్థలంలో మాస్ ప్లాంటేషన్ విద్యార్థులు ,గ్రామ ప్రజలు, అధికారులు అందరూ పాల్గొని ఒక్కొక్కరూ ఒక మొక్క నాటారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి ఒక శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక చేసుకుని జూలై 30 వరకు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డు, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. మొక్కలు నాటేటప్పుడు 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు. విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటొద్దని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ , డిఆర్డీఓ రఘువరన్, డిసిఓ మనోజ్ కుమార్, మండల ఇన్చార్జి ఎమ్మార్వో శేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కత్తికంటే కలం గొప్పది

**ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి**

అనంతరం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కత్తికంటే కలం గొప్ప దని,రాజకీయాల్లోకి వచ్చాకనే తనకు జర్నలిస్టుల విలువ తెలిసిందని అన్నారు.మేము చేస్తున్న అభివృద్ధి పనులకు జర్నలిస్టుల సహకారం ఉండాలని,జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, వైద్య సహాయం ఇతర సౌకర్యాలు కల్పించేదుకు కృషి చేస్తానని,తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచానని నాలాంటి కొత్తగా ఎన్నికైన వాళ్లను ప్రోత్సహించాలన్నారు. ఎనిజాలను నిర్భయంగా వెలికి తీయాలి ఎఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్ రెడ్డి ప్రజలకు పత్రికలపై నేటికీ ఎంతో నమ్మకం ఉందని ప్రభుత్వ పథకాలు గాని, ప్రజా సమస్యలు గాని పత్రికల ద్వార ప్రజలకు చేరుతాయని,నిజాలను నిర్భయంగా వెలికి తీసినప్పుడే ప్రజలకు పత్రికల పై నమ్మకం ఏర్పడుతుందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ ప్రతాప్ గౌడ్,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-అదనపు కలెక్టర్ పి.అమరేందర్**



**నాగర్ కర్నూల్ : జూలై 08 ప్రజా జ్యోతి** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ, లక్ష్యాన్ని సుస్పష్టంగా నిర్దేశించుకుని,జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రమశిక్షణ మనిషిని విజేతగా మారుస్తుంది,విద్యాదశలో అలవాటు చేసుకున్న మంచి నైపుణ్యాలు,ఆచరణలు భవిష్యత్తులో విజయానికి బాటగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ పి.అమరేందర్ విద్యార్థులకు సూచించారు.మంగళవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన సౌకర్యాలు వసతులను పరిశీలించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన జరిగితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని క్రమశిక్షణ, పట్టుదల,ఉన్నత లక్ష్యాలను విద్యార్థులకు చిన్నతనం నుంచే నేర్పించాలన్నారు. అంతకుముందు మున్ననూర్ మన్ననూర్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైకార్ పథకంలో భాగంగా చెంచు మహిళా సంఘాల ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీ కలిగిన శానిటరీ నాప్కిన్ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న బాలికలకు శానిటరీ నాప్కిన్ లను పంపిణీ చేసే సామర్థ్యం, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ తదిత అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించి మహిళా సంఘాలతో చర్చించారు. తయారీ నాణ్యత తదితర అంశాలపై మహిళా సంఘాలతో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి బాసు నాయక్,టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## నగరంలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు కార్యకలాపాలను

# క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 08 జూలై ( ప్రజా జ్యోతి)

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.** నారాయణపేట జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కాలేజ్/ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లోని ఆడిటోరియంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై జిల్లాలోని వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్. పీలు, ఏ ఎన్ ఎం లతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో క్షయ వ్యాధి, (టిబి) నివారణకు జిల్లాలో తీసుకుంటున్నటువంటి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిని 2030 వరకు నివారించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. మన జిల్లాలో ఉన్నటువంటి మొత్తం వనరబుల్ పాపులేషన్ ( జనాభా)ను స్క్రీనింగ్ చేసి పది రకాల టీబీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరము, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడటం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికి ఎక్స్ రే, తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. టీబీ ముక్త్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలు పంచాయతీ, విద్య, గ్రామీణ అభివృద్ధి, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, మెప్మా శాఖల సమన్వయంతో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా వైద్య సిబ్బందిని బృందాలుగా విభజించి వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స తీసుకున్నన్ని రోజులు ప్రతి నెలకు 1000 రూపాయలు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ ఫర్ ద్వారా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి డబ్బులు తో వారు పోషకాహార



పదార్థాలను తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని, ఒక రోజు ముందే ఆయా గ్రామాల్లో టామ్ టామ్, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాలలో క్షయ వ్యాధి పరీక్షల నిర్వహణ, వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వైద్య శిబిరాలలో చేసిన పరీక్షల వివరాల నమోదులో నారాయణ పేట జిల్లా పూర్తిగా వెనుక బడి ఉందని కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో అందరూ సమన్వయంతో గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి, క్షయ వ్యాధి పరీక్షలు చేసిన వారి వివరాలతో పాటు వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసి రాష్ట్రంలో మన జిల్లా పనితీరును మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు. వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్య, సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేసే క్షయ వ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం ద్వారా జిల్లా యంత్రాంగం కలిసి పనిచేసి నారాయణ పేటను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెన్సీ డాక్టర్ శ్రీ గణ, జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఆర్థికాభివృద్ధి సాధన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల : జూలై 8 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి సాధనకు కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి మార్గాలతో కుటుంబ పోషణలో భాగ్యస్వామ్యం కావాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంధిర బోయి అన్నారు.జడ్చర్ల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శక్తి సంబరాలు ఈ నెల 12 నుంచి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి ,శాసన సభ్యులు సూచనలు సమన్వయంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం లో బాగంగా మంగళవారం జిల్లాలో అన్ని మండలం సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ నర్సింహులు ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంఈఓ మంజులాదేవి అధికారులు మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలి.



**జూలై-8-ప్రజా జ్యోతి** కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపన్నగౌడ్ ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలి.జాతీయ పార్టీ పిలుపుమేరకు నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పాపన్నగౌడ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఫసల్ భీమా యోజనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని,రైతు భరోసా కూడా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వేసిందని తర్వాత వేయదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ప్రతి సంవత్సరం 3విడుతలు రైతుల అక్కౌంట్లలోకి డబ్బులు వేస్తుందని చెప్పారు. ఎరువుల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని కృత్రిమ కొరత సృష్టించి రైతులను తప్పుదోవ పట్టిస్తోంది.ఖరీఫ్ సీజన్ కు ముందు అన్ని రాష్ట్రాలు ఎరువుల కొరకు వారికి ఎంత అవసరమో ఇండెంట్లు ఇస్తారని ఎలాంటి ప్రణాళికలు లేని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి లేదన్నారు. రైతులకు ఇస్తామన్న 500 బోనస్ వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ గారు,రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ గారు,మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ గారు, రఘు రామయ్య గౌడ్,మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, బాల్ రెడ్డి, సాయిబన్న,గ్రామ రైతులు పాల్గొన్నారు. ధన్యవాదాలు????

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

-నివాళులు అర్పించిన మంత్రి,ఎమ్మెల్యేలు



**నాగర్ కర్నూల్ : జులై 08ప్రజా జ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవే పరమ ధ్యేయంగా జీవించిన వైఎస్ఆర్ పాలన ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని,ఆయన చూపిన మార్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి,మేఘా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి లిఫ్ట్ ద్వార నీటిని విడుదల చేసిన మంత్రి జూపల్లి

-పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

-మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ :08 జూలై ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎల్లూరు గ్రామంలో నిరెగుమాన్ గడ్డ వద్ద గల మహాత్మాగాంధీ-కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్లో మంగళవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మోటార్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు.ఎంజీఎల్ఐ ప్రాజెక్ట్ లోని 28,29,30 ప్యాకేజి క్రింద ఉన్న ఎల్లూరు,సింగోటం, జొన్నల బొగుడ,గుడిపల్లి గట్టు జలాశయాలను నింపి ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయనున్నారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపో యిందన్నారు. పాలమూరు - రంగారెడ్డి, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఏ ప్రాజెక్ట్ ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కాగితాలపై జిల్లా ఆయకట్టును 4.60 లక్షల ఎకరాలకు పెంచారుతప్ప సాగునీటి విడుదలకు అవసరమైన పనులు చేపట్టలేదని, కాలువల్లోనీటి ప్రవాహ సామర్థ్యం పెంచలేదని, మోటర్లు ఏర్పాటు చేయలేదని, 5 మోటర్లలో 2 మోటర్లు కాలిపోయినా పట్టించుకోలేదన్నారు. జిల్లాలోని ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అప్పటి సీయం కేసీఆర్,మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావులను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ఇప్పుడు సాగునీటి ప్రాజెక్ట్ లపై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు నీరందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,డా.రాజేష్ రెడ్డి,మేఘారెడ్డి,సీఈ విజయభాస్కర్ రెడ్డి,ఎస్ఇ సత్యనారాయణ రెడ్డి, ఈఈలు శ్రీనివాస్ రెడ్డి,మాణిక్ ప్రభు, చంద్రశేఖర్, మరళీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ప్రమాదం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

విద్యార్థి దశనుండే క్రమశిక్షణ చాలా ముఖ్యం

సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, జూలై 8 (ప్రజా జ్యోతి):** ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం వాటి వ్యర్థాల వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచివుందనీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలపై సోషల్ మీడియా సైబర్ నేరాల గురించి ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ, ఐఐటి మైనింగ్ బాంబే పూర్వ విద్యార్థి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొని విద్యార్థినిలకు వివిధ అంశాలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనిషి నిత్య జీవిత వినియోగంలో ప్లాస్టిక్ ప్రముఖ పాత్ర వహిస్తుందని నాసిరకం ప్లాస్టిక్ వస్తువులు సంచులు వాడటం వల్ల పర్యావరానికి పెద్ద ప్రమాదం పొంచివుందని దాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ వివరించారు. ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని తమ ఇంటి నుండి ప్రారంభించి వారు నివసించే ప్రాంతం ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తయారు చేసుకొని భూకాలుష్యాన్ని నివారించాలని ఉపాధ్యాయ వృత్తి, తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు, దేవుడు ప్రసాదించిన వరం ఉపాధ్యాయులు అన్నారు. బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్ళాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం రోజు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తూ పౌరులు సన్మార్గంలో నడవాలని మంచిని బోధిస్తూ పోలీసుగా మేము కూడా ఉపాధ్యాయునీ వలె పని చేస్తున్నాము అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అని అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తాను కూడా మారుమూల పల్లెటూరులో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఐపీఎస్ అధికారిగా మీ ముందుకు వచ్చానని ఎస్పి తెలిపారు. అదే విధంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వంటింటి నుంచి విద్య వైద్య శాఖల వరకు ప్లాస్టిక్ వస్తువుల వాడకం విచ్చల విడిగా జరుగుతుందని అది అరికట్టవలసిన బాధ్యత నేటి తరంపై ఉందని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ లో కూడా రకాలున్నాయని రీసైక్లింగ్ చేయడానికి అనువైన వస్తువులను ఉపయోగించడం ప్రమాదం ఏమీ లేదని భూమిలో కలిసిపోని నాసిరకం ప్లాస్టిక్ కవర్ లు వస్తువుల వల్ల భూసారం తగ్గి పండే పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. అంగళ్లలో, హోటళ్లలో తినుబండారాలను ప్లాస్టిక్ కవర్ లో ఇస్తున్నారని వాటి వినియోగం విషతుల్యమని ఆయన తెలిపారు. తినుబండారాలు ఉన్న వ్యర్థ కవర్ లను రోడ్లపై గురవుతున్నా సంఘటనలు ఆయన గుర్తు చేశారు. ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పాడేయకుండా ప్లాస్టిక్ బాటిల్లో కవర్లలో వేసి రీసైకిల్ చేసే విధంగా మున్సిపల్ వారికి అందజేయాలని ఆయన అన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్ కారకమని తెలిపారు. ప్లాస్టిక్ స్థానంలో బట్ట జనపనార పేపర్ సంచులను వస్తువులను వాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉమాదేవి, ఉపాధ్యాయులు, పద్మావతి, పుష్పకుమారి, జ్యోతి, కల్పన, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడాలి

-తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులు దాదాపు 2000 కోట్లు



**గద్వాల(ప్రజాజ్యోతి) జూలై 08:** మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో అగ్రిగోల్డ్ కే.శ్రీరాములు డిల్ సి మెంబర్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ మీటింగ్ సమావేశం జరిగినది ఈ సమావేశంలో తెలంగాణ ఆస్తులు చెప్పడం జరిగినది. నారాయణ పేట్ జిల్లా ఊట్కూరులో 182 ఎకరాలు నర్వ మండలం లో 162 ఎకరాలు అలాగే తిమ్మాజిపేట 472 ఎకరాలు కొడంగల్లో 30 ఎకరాలు తాండూరులో 32 ఎకరాలు వీట్యాల 40 ఎకరాలు అలాగే మిడ్జిల్ 150 ఎకరాలు హైదరాబాద్ హైదరాబాదు నందు 10 ఎకరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు దాదాపు 2000 కోట్లు ఉంటావని పేర్కొన్నారు అలాగే కస్టమర్ కి ఇచ్చే అమౌంట్ దాదాపు 500 కోట్ల లోపల ఉంటుందని చెప్పడం జరిగినది అలాగే అగ్రిగోల్డ్ ఆస్తులు కాపాడాలని ఆల్ ఇండియా అసోసియేషన్ వారు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కే, జనార్దన్ రావు, వెంకటేష్, ఈశ్వర్, సతీష్, దస్తగిరి, వెంకటన్న, దేవేంద్ర, మల్లకల్, పాల్గొనడం జరిగింది.

## కాకతీయ ప్రైవేట్ పాఠశాల బస్సును సీజ్ చేసిన అధికారులు

బస్సుకు సరైన అనుమతులు లేనందున సీజ్ చేసిన డిటిఓ




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 08:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ అయిజ పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో ఉన్న కాకతీయ మెమోరియల్ పాఠశాల బస్సును అధికారులు సీజ్ చేశారు.గద్వాల జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడులు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులను పరిశీలించగా బస్సుల యొక్క ఫిట్నెస్, అనుమతులు పరిశీలించటం జరిగింది.కాకతీయ మెమోరియల్ పాఠశాలకు చెందిన బస్సుకు అనుమతులు సక్రమంగా లేని కారణంగా టి ఎస్33టి1998 బస్సును సీజ్ చేసినట్లు డీటీఓ వెంకటేశ్వరరావు తెలిపారు.ఇంకా ఫిట్ నెస్ లేని బస్సులు ఉన్నట్లయితే కచ్చితంగా సీజ్ చేస్తామని తెలిపారు.

## తెలంగాణలో రాబోయే మూడురోజుల వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రాబోయే మూడురోజుల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.

# వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు

- ఏదుల నుంచి కేఎల్ఐ కి లింకు కెనాల్ ఏర్పాటు
- 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ టు రిజర్వాయర్ ఏర్పాటు
- గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధమై ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎల్లూరు పంప్ హౌస్ వద్ద ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మోటార్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వలన వనపర్తి నియోజకవర్గం లోని ఏ ఒక్క సాగునీరు అందడం లేదని ఏదుల రిజర్వాయర్కు సంబంధించి లింకు కెనాల్లు నేటి వరకు పూర్తి కాలేదన్నారు. గత బీఆర్ఎస్ నాయకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 90 శాతం పూర్తయిందని 10% పూర్తిచేస్తే సాగునీరు అందించవచ్చునని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏదుల రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కేఎల్ఐ కెనాల్ కు లింకు



కాలువలను ఏర్పాటు చేస్తే సాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదేవిధంగా డి 8, డి 5 కాలువలను వెడల్పు చేసేందుకు నివేదికలు తయారు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డితో పోలికా.

- అభివృద్ధిపై చర్చకు రా అంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్..!


**వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలల కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 60వేల ఉద్యోగాలిచ్చామనీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కేటీఆర్ ఎల్బీ స్టేడియానికి వస్తే 60వేల ఉద్యోగులను లెక్కపెట్టి చూపిస్తామంటే అక్కడకు రాడు, అసెంబ్లీకి రమ్మంటే అక్కడకూ రాడంట. కొడంగల్ వస్త, గజ్వేల్కొస్త, సిరిసిల్లకొస్త అంటూ బీరాలు పోతున్నారంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి విమర్శించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. 11295500 కోట్ల రూపాయల విలువగల 517 సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 20423664 కోట్ల రూపాయల విలువ గల 204 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ఏమి పుడంగి కాదు ఆయన సిరిసిల్ల ఎమ్మెల్యే, నేను వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని వనపర్తి నుంచి సవాల్ చేస్తున్నామన్నారు. మాతో చర్చకు 60వేల పుస్తకాలు చదివిన మీ అబ్బను తీసుకుని అసెంబ్లీకి రా అక్కడ చర్చిద్దామని మీకు సీఎం రేవంత్ రెడ్డికి పోలికా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలనీ ఆయన సవాలు విసిరారు. అదేవిధంగా గడచిన 18 నెలల్లో కాలంలో వనపర్తిలో రూ.10.33కోట్ల విలువ చేసే 4776 సీఎంఆర్ఎఫ్, 10 విడతలుగా రూ.39కోట్ల విలువ చేసే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 3863 చెక్కులిచ్చామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ పెద్దమొత్తంలో ఖర్చు భరించలేని పేదలు 230 మందికి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందేందుకు రూ. 4కోట్ల విలువ గల ఎల్ఓసీలు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మన జిల్లాతో ఉన్న అనుబంధం కారణంగా ఇవన్నీ చేసుకుంటున్నామని ఇంకా అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ మధ్యకాలంలో జనం వాత వెడితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయి ఇంట్ల పడుకున్న వారు ఏదేదో మాట్లాడుతున్నారనీ ఆరోపించారు. రేపు జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్, సర్పంచు ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకడం కష్టమేనని



జోస్యం చెప్పారు. తాము ఎన్నికలలో ఓడిపోనున్నామనే ఫ్రస్టేషన్తోనే ఫోన్ట్యాపింగ్, అన్ని కుంభకోణాల కేసుల్లో ఇరుక్కున కేటీఆర్, వాళ్ల నాయన, బావ హరీష్ రావులా బట్ట కాల్చి కాంగ్రెస్ నాయకుల మీద వేస్తున్నారని విమర్శించారు. వనపర్తిలో కొందరు మిగిలి ఉన్న వారు అది చేయలే, ఇది చేయలే అంటున్నారనీ పదేళ్లలో ఒక్క రేషను కార్డయినా ఇచ్చిరా అని పుట్టిన, పెళ్లి అయిన వారి పేర్లను రేషను కార్డుల్లో చేర్చారా అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఒక్క ఇల్లు ఇవ్వలేదనీ అప్పుడిచ్చిన ఇందిరమ్మ ఇళ్లే నేటికీ ఉన్నాయనీ అన్నారు. బంజారా హిల్స్, జుబ్లీ హిల్స్లోఉండే ధనికులు తినే సన్నబియ్యం రేషను షాపుల ద్వారా ప్రజలకు ఇస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబడి ఉందనీ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉచిత కరెంటు, రాయితీ పైన పనిముట్లు, రేషన్ బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ విద్య, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు 40 శాతం మిస్ చార్జీల పెంపు, లాంటి అనేక పథకాలు నేడు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.లరి

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం..

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు ఉపయోగపరమైన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, ఆయా మండలాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చందాపూర్ గ్రామానికి గల రోడ్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఎమ్ ఆర్ ఆర్ నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటి లో సైతం రవాణా సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా ను విజయవంతం చేయాలి

**– ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు**

**వనపర్తి టౌన్, జులై 8 (ప్రజా జ్యోతి):** తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జూలై 12న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన “మహా ధర్నా”ను విజయవంతం చేయాలని జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వినోద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, ఆర్గనైజర్ సెక్రెటరీ సూగూరు సుభాష్, సహాయ కార్యదర్శి రవి సాగర్, మహేందర్, శ్రీహరి, ధర్మ , శ్రవణ్, రఘు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్మిక సమ్మెకు తరలి రాండి




**› ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్**

**నాగర్ కర్నూల్ జులై 8 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఐఎంపిఎల్ కార్మికులు, లోడింగ్ అన్లోడింగ్ హమాలీ కార్మికుల సభ ను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనాల అమలు ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున తరలి వచ్చి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కొడ్స్ కార్మికుల యొక్క హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని వాటి రద్దు కోసం కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని వారు పేర్కొన్నారు. 1885 చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 29 కార్మిక చట్టాలను నాలుగు కొడ్స్ గా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు 1948 లో వచ్చిన కనీస వేతన చట్టాన్ని పక్కకు పెట్టి కేవలం బడా పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చే విధంగా ఒకరోజు కనీస వేతనాన్ని 178 రూపాయలుగా నిర్ణయించడం దుర్మార్గమని వారు అన్నారు. ఈ దేశానికి సంపద సృష్టికర్తలు కార్మికవర్గం అయితే మోడీ మాత్రం దేశానికి సంపద సృష్టికర్తలు పారిశ్రామికవేత్తలు బడా పెట్టుబడిదారులని చెప్పడం కార్మిక వర్గాన్ని అవహేళన చేయడమేనని అన్నారు.. అందులో భాగంగా 1975 లో వచ్చిన ఆక్టాయిడ్ ఫార్ములా పారిశ్రామిక వివాదాల చట్టం వీటన్నిటిని ఏవి పరగణలోనికి తీసుకోకుండా మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు.. అందులో భాగంగా ఒకవైపు కనీస వేతనాన్ని పెంచాలని కార్మికులు పోరాటం చేస్తుంటే పరిధినాన్ని తగ్గించమని అడుగుతుంటే మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లో భాగంగా గుజరాత్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలు కార్మికుల యొక్క పని దినాన్ని 10 గంటలుగా నిర్ణయించడం బడా పెట్టుబడి పారిశ్రామికవేత్తలకు మోడీకి మేలు చేకూర్చే విధంగా ఉన్నాయని వారు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కార్మిక వర్గానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి, ఐఎంఎఫ్ఎల్ సిపిఐ మండల కార్యదర్శి షేక్ ఖాజామైనుద్దీన్, కార్మికులు లక్ష్మణ్, కృష్ణ, అరవింద్, యాదయ్య, రమేష్, నాగరాజు,పి రాజు, లోడింగ్ అన్ లోడింగ్ హమాలి, వెంకటేష్ కృష్ణ రాములు అశోకు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్ ఏ ఎల్ డి డిగ్రి కళాశాలలో ఘనంగా ప్రతిభకు పురస్కారం కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా హాజరైన పదవ బెటాలియన్ కమాండెంట్ జయరాజ్,ప్రిన్సిపాల్ షేక్ కలందర్ భాష**



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 08:జై నడిగడ్డ యువత టీంకు** ప్రశంసలు తెలిపిన ముఖ్య అతిథులు,తెలంగాణ రాష్ట్ర సాట్స్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ స్థాపించిన జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రతిభకు పురస్కారం ఎంతో అభినందించదగ్గ విషయమని చాలా చక్కటి కార్యక్రమాన్ని తీసుకున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన 10 బెటాలియన్ కమాండెంట్ జయరాజ్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాషలు జై నడిగడ్డ యువత జిల్లా కమిటీనిఅభినందించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యేడి డిగ్రీ కళాశాల ఆడిటోరియం వేదికలో మంగళవారం జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పదవ తరగతి,ఇంటర్, డిగ్రీలో ప్రతిభ కనబరిచిన టాపర్లను ఘనంగా విద్యార్థులను శాలువాతో సన్మానించి మెమెంటోలను ముఖ్య అతిథుల చేత అందజేశారు,ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అయినటువంటి పదవ బెటాలియన్ కమాండెంట్ జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని ప్రతి విద్యార్థి ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును ఆపకుండా ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు నేను కూడా చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు పడి చదువుకొని ఈరోజు ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు తెలిపారు,తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చానన్నారు.ఒక లక్ష్యాన్ని పెట్టుకుని విద్యార్థులు చదువుకొని ముందుకు సాగి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.విద్య లేనివాడు ఏమీ చేయలేడని ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. కమాండెంట్ స్వతహాగా ముగ్గురు విద్యార్థినులకు నగదు బహుమతులను అందజేశారు.వ్యసనాలకు బానిసలు కావొద్దు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కలందర్ భాష విద్యార్థులు మత్తు పదార్థాలకు దురలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. ఇంటర్మీడియట్ దశనుండే విద్యార్థులకు జీవితంలో స్థిరపడే అవకాశాలు మొదలవుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి చక్కటి ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగాలని కోరారు.సెల్ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోకుండా ఫోన్లను మంచి కోసం వినియోగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ చాలా చక్కటి కార్యక్రమాన్ని ఎంచుకొని నిర్వహించడం అభినందన విషయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ పల్లె రాజు,మాజీ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ, ముదిరాజ్,బీసీ శ్రీనివాసులు,బీచుపల్లి అంజి ముదిరాజ్, జూనియర్ కళాశాల అధ్యాపకులు మహేందర్, రామాంజనేయులు గౌడ్, నాయకి రాముడు,జె ఎన్ వై సభ్యులు వీరేష్, తిమ్మప్ప,నరసింహులు గౌడ్,రమేష్ గౌడ్,ఈరన్న గౌడ్,మధు గౌడ్,గట్టన్న నాయుడు,ఆయా కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కత్తి కంటే కలం గొప్పది







ుజర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
ుఅర్హులైన జర్నలిస్టులకు ఇంద్రమ్మ పథకంలో చోటు కల్పిస్తాం
ుఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
ుజర్నలిస్టుల అభివృద్ధికి కృషిచేస్తా
ుఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి
ుజర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికి తీయాలి
ుకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్ కర్నూల్ : జులై 08ప్రజా జ్యోతి** కత్తి కంటే కలం గొప్పదని జర్నలిస్టుల పై నేటికీ ప్రజలపై నమ్మకముందని జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన నిరుపేద జర్నలిస్టులందరికీ ప్రభుత్వ పథకాలలో,ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ లో నిఇర్వహించిన టి.యు.యు.డబ్ల్యూ (ఐజే యు) యూనియన్ జిల్లా నాలుగో మహాసభలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహాత్ అలీ, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి,కసిరెడ్డి నారాయణరెడ్డి, యూనియన్ నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానన్నారు.ుకత్తికంటే కలం గొప్పది ుఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి అనంతరం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కత్తికంటే కలం గొప్ప దని,రాజకీయాల్లోకి వచ్చాకనే తనకు జర్నలిస్టుల విలువ తెలిసిందని అన్నారు.మేము చేస్తున్న అభివృద్ధి పనులకు జర్నలిస్టుల సహకారం ఉండాలని,జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, వైద్య సహాయం ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని,తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచానని నాలాంటి కొత్తగా ఎన్నికైన వాళ్లను ప్రోత్సహించాలన్నారు. ునిజాలను నిర్భయంగా వెలికి తీయాలి ు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్ రెడ్డి ప్రజలకు పత్రికలపై నేటికీ ఎంతో నమ్మకం ఉందని ప్రభుత్వ పథకాలు గాని, ప్రజా సమస్యలు గాని పత్రికల ద్వార ప్రజలకు చేరుతాయని,నిజాలను నిర్భయంగా వెలికి తీసినప్పుడే ప్రజలకు పత్రికల పై నమ్మకం ఏర్పడుతుందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ ప్రతాప్ గౌడ్,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్లాంటేషన్




కార్యక్రమం మొక్కల ప్రాముఖ్యతను తెలిపేలా డ్రాయింగ్ కాంపిటీషన్
-మొక్కలను నాటిన విద్యార్థినీ,విద్యార్థులు

**నాగర్ కర్నూల్ : జులై 08** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈశ్వర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులచే మొక్కలను నాటించి మొక్కల ప్రాధాన్యతను తెలుపుతూ డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొక్కలు పర్యావరణానికి ప్రాణరక్షకావాలని,మానవుని మనుగడకు అవి జీవనాధారమ ని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియదర్శన్,అకాడమిక్ డీన్ చంద్రశేఖర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ శివరాం రెడ్డి,సి బ్యాచ్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ కృష్ణయ్య సోమవారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమాదానికి గల కారణాలను ్థానిక ఎస్సై శివకుమార్తో వాడికి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తక్షణ సహాయంగా పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకి అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జాలాషయానికి పోటీట్టిన వరద

-12 గేట్లుఎత్తేసిన అదకారులు
-గత 25 ఏళ్లలో మొదటి సారి



**నాగర్ కర్నూల్ : జులై 08ప్రజా జ్యోతి** 25 సంవత్సరాల తర్వాత మొదటిసారి జూన్ మొదటి వారంలో శ్రీశైలం ప్రాజెక్టు క్రస్ట్ గేట్స్ ఎత్తి నీరు వదలడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. 2024లో జులై 29న గేట్లు ఎత్తడం జరిగింది. ఈసారి ముందుగానే జూలై 8న, గేట్లను ఎత్తి కృష్ణకు ఎగువన భారీగా వర్షాలు కురవడంతో జూన్ నుండే వరద రావడం ప్రారంభమైంది. 880 అడుగులకు చేరుకోగానే 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 192 టీఎంసీలకు చేరుకున్నది. 184 టీఎంసీలు ఉన్నప్పుడే గేట్లు తెరువగా ఏడాది ఎక్కువగా నీటిని నిల్వచేసారు.ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టుకు 1.71 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుంది.ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 129 టీఎంసీలు కాగా 88 టీఎంసీలకు చేరుకున్నది. లక్ష 11 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో అలమట్టి నుంచి దిగువకు విడుదలచేస్తున్నారు.అటు నారాయణపూర్ ప్రాజెక్టు కూడా నిండుకుండలా మారడంతో 37.64 టీఎంసీలకు చేరుకున్నది. నారాయణపూర్ నుండి 1 లక్ష 15 వేల క్యూసెక్కులు వస్తుండగా 30 గేట్ల ద్వారా దిగువకు లక్ష 12 వేల క్యూసెక్కులు జూరాలకు వదులుతున్నారు.జూరాల సామర్థ్యం కూడా పూర్తిస్థాయికి చేరుకుందిడ్యాం 12 గేట్ల ద్వారా శ్రీశైలంకి జూరాల నుండి నీటిని విడుదల చేస్తున్నారు.